SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 జనవరి 2022

నిరుద్యోగ యువత కు బాసటగా జనసేన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న పరిస్థితి, నయవంచనకు గురయ్యామనే వేదన అందరినీ కలచి వేస్తుంది. వైసీపీకి 151మంది ఎమ్మెల్యేలతో అంత మెజారిటీ చట్టసభల్లో దక్కడంలో ఆ 30 లక్షల మంది నిరుద్యోగ యువత ప్రధాన కారణమయ్యారు. ఎన్నికలకు ముందు రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వైసీపీ ఇచ్చిన హామీని విశ్వసించి అన్ని సీట్లు ఇస్తే అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తరవాత 10 వేల ఉద్యోగాలు ఇస్తామనడంతో యువత తాము వంచనకు గురయ్యామని ఆవేదనతో ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండరుపై ఆందోళన చెందుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా జనసేన పార్టీ నిలిచింది.

ఆంధ్ర రాష్ట్రం లో నిరుద్యోగ సమస్య రోజురోజుకి పెరిగిపోతుంది. పెట్టుబడులు పరిశ్రమలు లేక నిరుద్యోగులు అల్లాడిపోతుంటే ప్రభుత్వం మాత్రం దున్నపోతు మీద వర్షం కురిసినట్లు వ్యవహరిస్తుంది. ప్రతి ఏడాది జనవరి 1 తేదీన విడుదల చేస్తాము అన్న జాబ్ క్యాలెండర్ ని ఇప్పటిదాకా విడుదల చేయకపోగా ప్రస్తుత ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచి నిరుద్యోగుల ని మళ్లీ దెబ్బకొట్టింది. ఏ.పీ లో జాబ్ క్యాలెండర్ కోసం ఎదురుచూస్తున్న 30 లక్షల మంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లింది. డిగ్రీలు, ఎం.బీ.ఏ,లు పీ.జీ,లు చేసిన యువత నోటిఫికేషన్ కోసం ఎదురుచూడటంలోనే పుణ్యకాలం పూర్తయిపోతుంది. స్వతంత్ర భారతంలో అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం తమదే అని ప్రగల్భాలు పలికిన వై.సి.పి ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగాలకు కొత్త భాష్యం చెబుతూ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కూడా తమ ఖాతాలోనే వేసుకునే పరిస్థితి కనిపిస్తుంది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంటూ వై.సీ.పీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో భారీగా హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత మొదటి జాబ్ క్యాలెండర్ను విడుదల చేసింది. 6,03,756 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంటూ భారీగా ప్రకటన చేసింది. తీరా వాస్తవంలోకి వస్తే అందులో పట్టుమని 10 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కూడా లేని పరిస్థితి. ఇక స్వచ్ఛందసేవా కార్యక్రమం అని ప్రవేశపెట్టిన వాలంటరీ ఉద్యోగులకు నెలకు కేవలం ఐదు వేల రూపాయలు వేతనం కూడా చెల్లించలేకసేవా కార్యక్రమం పేరుతో తమ పార్టీ కార్యక్రమాలకు బానిసలు చేసింది. అర్హతకు తగిన ఉద్యోగాల్లేక స్వయం ఉపాధి కోసం ఎదురుచూస్తున్నా 50 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సబ్సిడీ రుణాలు లేకుండా చేసింది. రాష్ట్రంలో పట్టాలు తప్పిన నిరుద్యోగ సమస్య జనసేనాని పవన్ కళ్యాణ్ గారిదగ్గరకు చేరింది. నిరుద్యోగులకు ఉపాధి అన్నారు కాబట్టే జగన్మోహన్ రెడ్డి కి పట్టం కట్టాం అని వారు అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు కనీసం గోచీ గుడ్డ కూడా కట్ట లేదని వాపోయారు. నిరుద్యోగుల ని కేవలం ఓటు బ్యాంకు లాగా మాత్రమే చూసే వైసీపీ ప్రభుత్వాని జనసేన తొందర్లోనే తిప్పికొడుతూ ఉంది అని రాష్ట్రంలో యువత ఆకాంక్షిస్తున్నారు.

"రెండున్నర లక్షల ఉద్యోగాల హామీని నిరుద్యోగ యువత నమ్మింది. 30 లక్షల మంది యువతీయువకులు ఉద్యోగాల కోసం ఆశగా చూస్తున్నారు. పోలీసు విభాగంలో 74వేల ఉద్యోగాలు ఉన్నాయని గుర్తించి బడ్జెట్ అంశాలను దృష్టిలో ఉంచుకొని ఏటా 6 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఇప్పుడు జాబ్ క్యాలెండరులో 460 పోస్టులే చూపించారు. పోలీస్ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకొని సిద్దమవుతున్న యువతీయువకుల పరిస్థితి ఏమిటి? అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించటం జరిగింది.

25 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న లక్షల మంది ఆ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యారు. అసలు ఉపాధ్యాయ ఉద్యోగాల ఊసే లేదు. రెండు వేల వరకూ గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. జాబ్ క్యాలెండర్లో 34 పోస్టులు మాత్రమే ప్రకటించారు. 30 లక్షల మంది అర్హులు ఉంటే 34 ఉద్యోగాలా?

ఉద్యోగాలు వస్తాయని యువత ఢిల్లీకి వెళ్ళి, హైదరాబాద్ వెళ్ళి, అవనిగడ్డ వెళ్ళి... వేరే నగరాలకు వెళ్ళి కోచింగ్ తీసుకొంటున్నారు. వారందరి పరిస్థితి ఏమిటి? అని నిరుద్యోగ యువత తమ ఆవేదనను తెలియచేస్తున్నారు. కోచింగ్ ల కోసం ఎక్కడెక్కడో ఉండి కష్టపడి చదువుకొంటూ ఉన్నామనీ, అర్హతలు ఉన్నా ఉద్యోగాలు లభించని పరిస్థితి ఈ జాబ్ క్యాలెండర్ వల్ల నెలకొందని ఆవేదనకు లోనవుతున్నారు. ఈ అంశంపై జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో చర్చించి నిరుద్యోగ యువతకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకోవటం కూడా జరిగింది. పట్టు బట్టలు, బంగారం ఇవ్వక్కరలేదు. చక్కటి భవిష్యత్ ఇవ్వండి చాలు. తమ పార్టీలోని రాజకీయ నిరుద్యోగుల కోసం లేని పదవులు, కొత్తకొత్త పదవులు సృష్టించి ఉపాధి కల్పించిన వైసీపీ ప్రభుత్వం... ఉన్న ఉద్యోగాలను ఎందుకు ఇవ్వడం లేదు... తమ పార్టీ వారిపై ఉన్న శ్రద్ధ, హామీ ఇచ్చిన 2.5 లక్షల ఉద్యోగాలపై ఎందుకు లేదని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు జనసేన పార్టీ అన్ని జిల్లా కేంద్రాల్లో జన సైనికులు, నాయకులు నిరుద్యోగ యువతను కలుపుకొని జిల్లా ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజీల దగ్గరకు వెళ్ళి వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన 2.5 లక్షల ఉద్యోగాల హామీని గుర్తు చేస్తూ వినతి పత్రాలు కూడా ఇవ్వటం జరిగింది. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ అండగా ఉంటుంది పవన్ కళ్యాణ్ తెలపటం కూడా జరిగింది .

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 జనవరి 2022



గుడివాడను గోవాగా మార్చిన మంత్రి కొడాలి మాట ప్రకారం పెట్రోల్ పోసుకోవాలి: జనసేన పార్టీ డిమాండ్

శతఘ్ని న్యూస్: తిరుపతి, శతాబ్దాల కాలంగా దేశవ్యాప్తంగా భారతీయులు, తెలుగు ప్రజలు సంక్రాంతి సంబరాలను అతి పవిత్రంగా జరుపుకొంటారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ రోజుల్లో గుడివాడలోని కొడాలి నాని కళ్యాణమండపంలో ధనమే దేయంగా, కేసినో, పేకాట ఇతరత్రా డ్యాన్స్ కార్యక్రమాలు గుడివాడలో నిర్వహించి ఆంధ్ర ప్రజల మనోభావాల్ని దెబ్బతీసే విధంగా మంత్రి స్థాయిలో ఉండి ఇలా హీనంగా నడుచుకోవడం బాధాకరమని.. ఈ ఘటనను నిరూపిస్తే తాను పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానన్న కొడాలి నాని మాటను నిలబెట్టుకోవాలని... జనసేన తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జ్ కిరణ్ రాయల్.. ప్రెస్క్లబ్లో ... పెట్రోల్ క్యాన్ చేత పట్టుకొని .. వీడియో ఆధారాలతో పూర్తి సాక్షాలతో నానిని డిమాండ్ చేశారు... జనసేన నేతలు రాజారెడ్డి, రాజేష్ యాదవ్, సుమన్ బాబు, కిషోర్, సాయి యాదవ్ తదితరులతో కలిసి కిరణ్ మాట్లాడుతూ మంత్రి స్థాయిలో ఉండి ఈ గ్యాంబ్లింగ్ కార్యక్రమాల్ని నిర్వహించి, ఎంట్రీ టికెట్ ఒక్కొక్కరి వద్ద 10,000 వసూలు చేసి చివరికి పేకాటలో గుడ్డలు కూడా కోల్పోయి ఆటగాళ్లు పరిగెత్తే పరిస్థితికి.. నాని కారకుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముందు తాను ఏ పాపం చేయలేదని.. నిరూపిస్తే చస్తానని ప్రగల్భాలు పలికిన నాని.... ఏపీ ప్రజలు ఫ్లవర్లు కాదు ఫైర్లని ... గెలిపించిన గుడివాడ జనమే ప్రత్యక్షంగా సంక్రాంతి సంఘటనను తెలిసినవారని... వాళ్ల చేతిలోనే నాని ఆహుతి అవుతాడని జోస్యం చెప్పారు. సులువైన చావు ఉరినా లేక పెట్రోలా నిర్ణయించుకుంటే... ఉరితాడు, పెట్రోల్ ని తాము అందిస్తామని చురకలు విసిరారు. సీఎం జగన్ ఎయిర్ పోర్టులను పెంచుతామన్నమాట సాధ్యం కాదని, తిరుపతి ఎయిర్పోర్ట్ కు వెళ్ళే దారిని రిపేర్లు చేస్తే చాలని విమర్శించారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండగా జనసేన

శతఘ్ని న్యూస్: తాళ్లపేటలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు అండగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశశ్విని చేతుల మీదుగా రైస్ పేకేట్స్ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూసపాటి రేగ , మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనపార్టీ శ్రీకాళహస్తి పట్టణ కమిటీ నియామకం

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆమోదంతో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడిగా భవాని శంకర్ రామానాయుడుని నియమించడం విదితమే. పూర్తి స్థాయి శ్రీకాళహస్తి పట్టణ కమిటీ సభ్యులను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ సూచనల మేరకు నియమించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణంలోని సమావేశం ఏర్పాటు చేసి నియామక పత్రాలను నూతనంగా నియమింపబడ్డ నాయకులకు అందించడం జరిగింది అని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి వినుత కోట తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మణికంఠ, డా.పవన్ బొక్కిశం, ప్రధాన కార్యదర్శులుగా షేక్ కరీముల్లా, రవి కుమార్ రెడ్డి, నగేష్, సురేష్, ప్రమోద్ లను, కార్యదర్శులుగా సలీం, మున్నా, తేజా, ఖాదర్ లను, సంయుక్త కార్యదరర్శులు గిరీష్, శేఖర్ రెడ్డి, చందు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొనటం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 జనవరి 2022



కష్టాల్లో ఉన్న సహచర మిత్రునకు ఆర్థిక సహాయం చేసిన జనసైనికులు

శతఘ్ని న్యూస్: అగనంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ 2008-09 సంవత్సరంలో ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన తమ తోటి సహచర విద్యార్థి నేపాల్ నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడినటువంటి బాల బహుదూర్ పెద్ద కుటుంబంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తరుణంలో తన బ్యాచ్ కి చెందిన జనసైనికులు జీవీఎంసీ 85వ వార్డు జనసేనపార్టీ ఇన్చార్జ్ గవర సోమశేఖర్ రావు చేతుల మీదుగా రూ. 8000/- ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. తమ సహచర మిత్రుడును కష్టాలలో ఆర్థికంగా ఆదుకున్న జనసైనికులను ముఖ్యంగా ఈ గ్రూప్ ని చొరవ తీసుకుని ముందుకు నడిపిస్తున్న పిల్లా శివ కుమార్ని మరియు ఇతర బ్యాచ్ సభ్యులను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా వారు కూడా ఇతరులకు చేతనైన సహాయం చేయవలసిందిగా గవర సోమశేఖర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మరియు ఇతర సహచర మిత్రులు పాల్గొన్నారు.

పెనికేరులో జనసేన ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు

శతఘ్ని న్యూస్: ఆలమూరు మండలంలోని, పెనికేరు గ్రామంలో దోమలు విజృంభనతో గ్రామస్తులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఇది గమనించిన జనసేన నాయకులు సుమారు 20వేలు వెచ్చించి స్వచ్ఛందంగా దోమలు నివారణ చర్యలు చేపట్టారు. ఈ మేరకు తొలిరోజు పలువార్డుల్లో ఎం.ఎల్.ఆయిల్ ను పిచికారీ చేశారు. దింతో వారి ఉదారతకు పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరం మండల కార్యకర్తలతో సమావేశం

శతఘ్ని న్యూస్: పోలవరం, శనివారం నాడు పోలవరంలో నియోజకవర్గ ఇంచార్జి చిర్రి బాలరాజు మరియు మండల అధ్యక్షులు గుణపర్తి సత్యనారాయణ (చిన్ని), జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ అధ్వర్యంలో మండల కమిటీ వేయటం కొరకు కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.

సాగు భూములకు నష్ట పరిహారం చెల్లించాలని హెచ్చరించిన శివదత్ బోడపాటి

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం రాజయ్యపేటలో 2013 వ భూసేకరణ ఆక్ట్ కింద రైతులకు ఎటువంటి నష్ట పరిహారం సాగు భూములకు, మొక్కలకు వెయ్యలేదు. పై వాటికి నష్టపరిహారం ఇవ్వలేదు. కాబట్టి ఏపీఐఐసీ వారు చేపడుతున్న పనులను శనివారం ఆపడం జరిగింది. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ఈ కార్యక్రమంలో వారిని హెచ్చరించడం జరిగింది. నష్ట పరిహారం సాగు భూములకు పరిహారం చెల్లించిన తర్వాతే మీరు ఏ విధమైన పనులు ఐనా చేసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేపల రామకృష్ణ, రాంబాబు, కొప్పిచెట్టి వెంకటేష్, పీక్కి స్వామి, చందనడ గబ్బర్ సింగ్, సుబ్బు, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

విశాఖ పశ్చిమ జనసేన ఆధ్వర్యంలో "ఆకలితో ఉన్న వారికి భోజనం"

శతఘ్ని న్యూస్: విశాఖ పశ్చిమ నియోజకవర్గం, ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయంకై పేద ప్రజల ఆకలి నింపే ప్రయత్నంగా "ఆకలితో ఉన్న వారికి భోజనం" అనే కార్యక్రమాన్ని ప్రతి శనివారంలాగే ఈ శనివారం కూడా పిజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోపాలపట్నం రైల్వే స్టేషన్ నందు జరిగిన కార్యక్రమం అలాగే శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి భక్తులకు అన్నదానం కార్యకార్యక్రమంలో విశాఖ పశ్చిమ జనసేన నాయకులు శ్రీ పెతకంశెట్టి శ్యామ్ సుధాకర్ మరియు జనసైనికులు ప్రకాష్, ప్రేమ్, చింటు మరియు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 జనవరి 2022



మాస్క్ ధరించడం మీద అవగాహన కల్పించిన జనసేన కార్పొరేటర్ మలగా రమేష్

శతఘ్ని న్యూస్: ఒంగోలులోనీ 38వ డివిజన్ లో శనివారం కరోనా వ్యాప్తి చెందుతున్న కారణంగా ప్రతి ఒక్కరు మాస్క్ ధరించడం మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ జనసేన కార్పొరేటర్ మలగారమేష్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి రాయని రమేష్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మడకశిర జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: మడకశిర మండలం కల్లుమర్రి పంచాయితీలో శనివారం జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి 40 మందీ పార్టీలో చేరడం జరిగింది. వారికి మడకశిర మండల నాయకులు టి.శివాజి కండువా వేసి ఆహ్వానించడం జరిగింది. ఇలాగే పార్టీని మరింత ముందుకు తీసుకుని వెళ్ళాలని తెలియచేయడం జరిగింది.

ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ 'ఆహార నిధి' కార్యక్రమం

శతఘ్ని న్యూస్: విశాఖ, శనివారం జరిగిన ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారి 'ఆహార నిధి' కార్యక్రమం కెజిహెచ్ వద్ద మధ్యాహ్నం 12 గంటలకు జరిగింది. ఈ యొక్క కార్యక్రమం జనసేన పార్టీ మరియు జి కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనసేన దక్షిణ నియోజకవర్గం ముఖ్య నాయకులు గోపి కృష్ణ చేతుల మీదుగా జరిగినందున ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వీరమహిళలు దుర్గ, సునీత జనసైనికులు మచ్చ రాజు, అరుణ్ మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటిక కోసం పోరాడుతున్న ముస్లిం మైనారిటీ జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: గత నెల రోజుల నుండి పుట్టపర్తి పట్టణంలోన హిందూ స్మశాన వాటికలో గోరీలను తొలగించి అక్కడ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించుకున్న ఎమెల్యే దుద్దకుంట శ్రీధర్ రెడ్డికి చుక్కెదురయింది. హెల్త్ క్లినిక్ స్మశాన వాటికలో కాకుండ వేరే మరొక చోట ఏర్పాటు చెయ్యాలని పట్టణ అఖిలపక్ష నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులు కూడా ఉద్యమాలలో ప్రధాన పాత్ర పోసించారు. ఈ ఉద్యమంలో "హిందూ స్మశానవాటిక పరిరక్షణ" కోసం జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకుడి గళం ప్రత్యేకంగా నిలిచింది. స్థానిక ఎమెల్యే పోలీసు బలగాలతో పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి నిరసనలు చెయ్యకుండ ఆంక్షలు విధిస్తు అక్రమంగ భవన నిర్మాణం చేపట్టారు. ఇందుకు ఉద్యమకారులు హైకోర్టును ఆశ్రయించి "స్టెటెస్కో" ద్వారా అక్రమ కట్టడం నిలిచేటట్టు చేసారు. అబ్దుల్ అబు మట్లాడుతూ"... మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు.. మీరు తీసుకునే అనాలోచిత నిర్మాణాలకు, పనులకు వ్యతిరేకం. పుట్టపర్తి అభివృద్ధి కోసం జనసేన పార్టీ నిత్యం పోరాడుతూనే ఉంటాం." అన్నారు. ఈ ఉద్యమంలో అఖిలపక్ష నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి "అబ్దుల్ అబు", జిల్లా కార్యదర్శి బొగ్గరం శ్రీనివాసులు, డా.తిరుపతేంద్ర, బోయ వంశీ, తలారి పెద్దన, పవన్ మరియు సాయి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ వయోపరిమితి పెంపుదల మీ రాజకీయ లబ్ధి కోసమే: పేడాడ రామ్మోహన్

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం, ఉద్యోగుల పదవీ విరమణ పెంచడం పై శ్రీకాకుళం జిల్లాలో ఏఐవైఫ్ ఆధ్వర్యంలో సిపీఐ కార్యాలయం నందు జిల్లా కార్యదర్శి లోకనాథ్ అధ్యక్షతన ఉద్యోగ సంఘాల అఖిలపక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు మరియు జనసేన నాయకులు ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జీ పేడాడ రామ్మోహన్ రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులు పిఆర్సి అడిగితే పదవీ విరమణ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచుతాం అనడం సరికాదని ఈ నిర్ణయం వల్ల వేలాది మంది నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించిన కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యింది తప్ప ఆచరణలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని చెప్పారు, సచివాలయ ఉద్యోగులకు కూడా నమ్మించి మోసం చేశారని మాట తప్పను మడమ తిప్పను అంటూనే సచివాలయ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారని సచివాలయం ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, ఎస్ఎఫ్ఐ నాయకుడు హరీష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, రవి రాధాకృష్ణలతోపాటు విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 జనవరి 2022



జనసేనపార్టీ క్రియాశీల వీరమహిళకు ప్రమాదభీమా చెక్కు అందజేసిన మాకినీడి

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం జనసేన క్రియాశీలక వీరమహిళ కుమారి పిల్లా రమ్యజ్యోతి రోడ్ల కాంపెయిన్ సమయంలో ప్రమాదవశాత్తు గాయపడ్డారు వారికి పార్టీ తరుపున వారికి వర్తించే మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కును(18,798/-) నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి వారి సోదరులు కందరాడ ఎంపీటీసీ సునీత(దినేష్) కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ మండలాల అధ్యక్షులు పట్టా శివ, అమరాది వల్లీ రామకృష్ణ, మరియు సెమ్మింగి శివ, పిల్లా శివ,గోపు సురేష్, అడపా శివరామకృష్ణ, కొండపల్లి శివ, పుణ్యమూర్తుల సూర్యనారాయణ, యాండ్రాపు శ్రీనివాస్, దొడ్డి దుర్గాప్రసాద్, మేళం బాబీ, కందా సోమరాజు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

స్కూల్ పిల్లల జీవితాలతో ఆటలడుతున్న ప్రభుత్వం

శతఘ్ని న్యూస్: తిరుపతి, స్కూల్ పిల్లల జీవితాలతో ఆటలడుతున్న రాష్ట్రప్రభుత్వం – స్కూల్ వద్ద ధర్నా చేపట్టి ఆన్లైన్ క్లాసులు ద్వారా పిల్లలు క్షేమంగా ఉంటారని స్కూల్స్ వద్ద నిరసన చేపట్టిన జనసేన. అన్ని రాష్ట్రాలలో విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు ద్వారా విద్యను బోధిస్తుంటే మన రాష్ట్రంలో కనీసం జాగ్రత్తలు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని వ్యతిరేకిస్తూ జనసేన నిరసన దీక్ష విద్యార్థులకు వెంటనే ఆన్లైన్ క్లాసులు ద్వారా విద్యను బోధించి తగు జాగ్రత్తలు చేపట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, సుమన్ బాబు, బలరాం, మునిస్వామి మరియు వీరమహిళలు జిల్లా కార్యదర్శులు కీర్తన, అమృత, అరుణ, జనసైనికులు మనోజ్, కిషోర్, సాయి దేవ్, రాజేష్, హేమంత్, రాజేంద్ర, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

డి ఎర్రవరం గ్రామం నుండి 20 మంది యువకులు జనసేనలో చేరిక

శతఘ్ని న్యూస్: నర్సీపట్నం, జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర సమక్షంలో నాతవరం మండల అధ్యక్షుడు మల్లాడి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి బైన మురళి, సీనియర్ నాయకులు మంగళ భాస్కర్ జనసేన పార్టీలోకి చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సూర్య చంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన జెండా ఎగిరే విధంగా గ్రామగ్రామాన ఉన్న యువకులు మరింత ఉత్సాహంతో జనసేన పార్టీలో చేరుతున్నారని ఇది మంచి శుభ పరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంగళ భాస్కర్ మరియు రేగుపండ్ల శివ మాట్లాడుతూ... అత్యంత యువత ఎక్కువగా ఉన్నటువంటి పార్టీ జనసేన పార్టీ యువత ఉత్సాహంతో ఉద్యోగ వ్యాపార లతో పాటుగా రాజకీయాలలో కూడా చైతన్యంతో ఉండటం చాలా శుభపరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లాడి శ్రీను, మురళి, నవీన్ మాట్లాడుతూ రాబోయే రోజులలో పార్టీ బలోపేతం మరింతమంది యువతని జనసేన పార్టీలో చేరే విధంగా గ్రామ గ్రామ పర్యటన చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, రాబోయే ఎన్నికలలో జనసేన జెండా ఎగిరే విధంగా పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ఆంధ్ర రాష్ట్రంలో రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ అరుణ్ కుమార్, వరహాలు బాబు, రమేష్, చిన్న, లక్ష్మీకాంత్, ప్రసాద్, అజయ్ ప్రసాద్, సంతోష్, పి స్వామి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా కోవిడ్ నిబంధనలు పాటించాలి: అమ్మిశెట్టి వాసు

శతఘ్ని న్యూస్: విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా కోవిడ్ నిబంధనలు పాటించాలి. మాస్క్ లేకుండా దయచేసి బయటకు రాకండి. భౌతిక దూరం పాటించండి. వృద్ధులు,దీర్ఘకాలిక అనారోగ్యంతో ఉన్నవారు, పిల్లల విషయంలో అప్రమత్తత పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ప్రజలందరినీ కోరారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 23 జనవరి 2022

ఉదయగిరి వైసీపీ నుంచి జనసేనకు చేరికలు

శతఘ్ని న్యూస్: జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గం నాయకులు ఆల్లూరి రవీంద్ర నాయకత్వంలో గత ఆరు సంవత్సరాలుగా వైసీపీలో ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలోకి చేరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షులు సూచనలతో పార్టీలో వారికి గౌరవ స్థానాన్ని కల్పిస్తామని, ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ బలోపేతానికి తోడ్పడాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ

★ఉద్యోగస్తుల సరైన వేతనాలుకల్పించటం దగ్గర నుంచి కార్యకర్తలకు గౌరవ స్థానం ఇవ్వటం వరకు పనిచేసే వారిని పూర్తిగా విస్మరించింది ఈ వైసీపీ ప్రభుత్వం...

గ్రామస్థాయి నుంచి ప్రజల నమ్మకాన్ని వైసీపీ ప్రభుత్వం కోల్పోతుందని తెలిపేందుకు నిదర్శనం ఈరోజు మిత్రులకు పార్టీలో చేరడం
ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నికల అప్పుడు తప్పితే ఎమ్మెల్యే గారు ఎప్పుడు సామాన్య ప్రజలకు కనపడని పరిస్థితి
ఎన్నో హంగులు ఆర్భాటాల తో అట్టహాసంగా ప్రజాధనంతో నిర్మితమైన ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర పరిస్థితుల్లో సామాన్య ప్రజలకు అందుబాటులో లేని దుస్థితి.
నియోజకవర్గం పూర్తిగా వెనుక పడిపోవడానికి కుటుంబ రాజకీయాలే కారణం.
గతంలో ఎంపీటీసీ ఎలక్షన్ లప్పుడు దౌర్జన్యానికి దిగిన మండలం నుంచి వైసీపీ కార్యకర్తలు పార్టీలో చేరడం సంతోషదాయకం అన్నారు.
ఈ ప్రభుత్వంలో కొన్ని కుటుంబాలు తప్పిస్తే సామాన్య ప్రజలు అభివృద్ధి శూన్యం.
ఉచిత పథకాల పేరుతో ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే మోసం చేసింది ఉత్తీర్ణులై వేరే ఉద్యోగాలు,ఉన్నత విద్యలకు వెళ్లేవారికి స్థానిక కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ రాని కారణంగా ఫీజు కడితే తప్ప వారికీ సర్టిఫికెట్లుటీ ఇవ్వలేని పరిస్థితి నెలకొంది..
పథకాల పేరుతో మాయ చేయడం తప్పితే అభివృద్ధి శూన్యం.
మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్న రాష్ట్ర రాజధాని చెప్పలేని దుస్థితి
అన్ని వర్గాలలో ఏర్పడిన అసంతృప్తి పూర్తిగా వైసిపి పార్టీని పతనం చేస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిషోర్ గునుకుల, సుధీర్ బద్దిపూడి, ఉదయగిరి నియోజకవర్గం నాయకులు అల్లూరి రవీంద్ర, నాయకులు సురేందర్ రెడ్డి, కిరణ్ కుమార్, తిరుపతయ్య, సురేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డిఏ లను రిలీజ్ చేయాలని శింగనమల జనసేన డిమాండ్

శతఘ్ని న్యూస్: అనంతపురం, శింగనమల, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని... రాష్ట్ర ప్రభుత్వం ఆశుతోష్ మిశ్రా పే రివిజన్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేయకుండా చీఫ్ సెక్రటరీ నేతృత్వంలోని కార్యదర్శుల కమిటీ రిపోర్టు ఆధారంగా చేసిన పిఆర్సి ప్రకటనను ప్రభుత్వ ఉద్యోగులందరూ ఏకతాటిపై వచ్చి తిరస్కరించడం తో జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. అలాగే అయిదు పెండింగ్ డిఏ లను రిలీజ్ చేయాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల దీర్ఘకాలిక ప్రయోజనాలను కాపాడే రకంగా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

మహిళ సాధికారత సేనాని తోనే సాధ్యం

శతఘ్ని న్యూస్: రాజకీయ అభ్యున్నతి లో నాటి ఝాన్సి రాణి నుంచి నేటి సాధారణ గృహిణి వరకు త్యాగ నిరతి పాత్ర చాలా కీలకం. అయితే ఇది అంతా ఒక యెత్తు అయితే అతి సాధారణమహిళలను రాజకీయాలలో చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన ఘనత జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిది అని ఘంట పదంగా చెప్పవచ్చు ఎందుకంటే ఒకప్పుడు రాజకీయ నాయకుల అండదండలతో వారికి చెందిన ఆడ బిడ్డలు మాత్రమే రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ జనసేన అదినేత ఇచ్చిన పిలుపుతో ఆయన మీద ఉన్న నమ్మకంతో అతీ సామాన్య మహిళలు కూడా ప్రత్యక్ష రాజకీయాలు వైపు మొగ్గు చూపడమే కాకుండా ఎంతో మంది యువతులు ఎన్నికల బరిలో నిలిచి గెలిచారు.
ఇది చర్చించ దగిన విషయం, రాజకీయ నేపధ్యం ఉన్న కుటుంబాలు రావడం వేరు ఏటువంటి రాజకీయ నాయకుల మద్దతు కూడా లేని మహిళలు ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొనడం వేరు. సేనాని ఇచ్చిన ధైర్యం ,నమ్మకం తో ఈ రోజు మహిళలు ఒడిదుకులను ఎదుర్కొని తట్టుకుంటూ ముందుకు అడుగులు వడివడిగా చేస్తున్నారు . అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా, కూతురిగా, తనపై ఉన్న కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలకి మద్దతుగా నిలిచిన , నిలుస్తున్నా వీర మహిళలు ఎందరో మరెందరో అందరికీ ఈ సందర్భంగా నా హృదయ పూర్వక వందనములు.

ఒక అతి సాదారణ మహిళలను వీర మహిళగా తీర్చి దిద్దిన పవన్ అన్న కి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకొంటూ.. వీర మహిళ విభాగం నాలుగవ వసంతం పూర్తి చేసుకొని ఐదవ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో మహిళ విభాగం నుండి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ..

మీ..
వీర మహిళ
మేడిచేర్ల .వెంకట సత్యవాణీరాము.
మలికిపురం మండల మహిళా ఎంపీపీ.

మారుమూల గ్రామాల్లో ఉండే సామాన్య జనసైనుకుడు చేసే కార్యక్రమాలను సైతం బాహ్యాప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారి గళాన్ని వినిపించడానికి మీ ముందుకు వచ్చింది శతఘ్ని న్యూస్. కావున మీ అందరూ జనసైనికులు చేసే కార్యక్రమాలను మా వాట్సప్ నంబర్ కు పంపించండి. మీరు పంపించే కార్యక్రమాలను మా వెబ్ సైట్, ఈ-పేపర్ మరియు ఛానల్ లో ప్రచురించడం జరుగుతుంది.
మా వాట్సప్ నంబర్: +91 9440176789, 9391115789